నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
కరీంనగర్
బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES



హైదరాబాద్‌లో కొత్త జైపాల్‌రెడ్డి, బీజేపీ కార్పొరేటర్ మర్రి భావనకు గులాబీ కండువా కప్పుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, బీజేపీ కార్పొరేటర్ కచ్చురవి



# బీఆర్‌ఎస్‌లోకి చేరికల వెల్లువ

అధినేత కేసీఆర్ సమక్షంలో చేరిన కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి, బీజేపీ ఇద్దరు కార్పొరేటర్లు

ఎన్నికల వేళ బీఆర్‌ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నది. రాష్ట్ర సర్కారు చేస్తున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి చేరికల పర్వం కొనసాగుతున్నది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఇతర పార్టీల నాయకులు గులాబీ పార్టీవైపు చూస్తున్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం యత్నించిన కొత్త జైపాల్‌రెడ్డి, నగర పాలక సంస్థలోని బీజేపీ కార్పొరేటర్లు మర్రి భావన, కచ్చు రవి మంగళవారం మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి హైదరాబాద్ వెళ్లారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వీరితోపాటు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి సతీశ్ సైతం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. - కార్పొరేషన్, అక్టోబర్ 31



ధరూర్‌లోని తమ ఇంటి ముందు మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు

## రాష్ట్రం రావడంతోనే మా కల నెరవేరింది

మాది జగిత్యాల అర్బన్ మండలం ధరూర్. నేను స్వర్ణకార వృత్తి పని చేస్త. నా భార్య ఇంటి పని చేస్తది. మాకు ఇద్దరు కొడుకులు, ఒక బిడ్డ. ఉన్న దాంట్లో కూతురికి పెండ్లి చేసినం. పెద్ద కొడుకు మూగల హరీశ్ మెడికల్‌షాప్‌లో పని చేస్తండు. చిన్న కొడుకు నరేశ్ చిన్నప్పటి నుంచి చదువులో ముందంజలో ఉండెటోడు. బీటెక్ చేసిండు. తెలంగాణ గవర్నమెంట్ అచ్చిన తర్వాత నేను జాబ్ కొడ్తనే అనెటోడు. అన్నట్టే రాష్ట్రం అచ్చింది. జాబ్‌లు పడ్డయి. నా కొడుకు పోలీస్ కొలువు కోసం కష్టపడ్డడు. 2016ల కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసిండు. కానీ, అప్పుడు రాలె. మళ్ల 2020ల ప్రిపేరైండు. అనుకున్నట్టే పోలీస్ కొలువు సాధించిండు. మా కాందాన్ల ప్రభుత్వ ఉద్యోగం చేసేటోళ్లే ఎవరు లేరు. నా చిన్న కొడుకు నరేశ్‌తో ఆ బాధ తీరింది. తెలంగాణ రావట్టే నా కొడుక్కి కొలువు అచ్చింది. మా కల నెరవేరింది. ఇప్పుడు ఎక్కడికెళ్లినా నాకు గర్వంగా ఉన్నది. మా కొడుకు లెక్కనే ఎంతో మంది పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు గవర్నమెంట్ నౌకర్లు కొట్టిన్రు.

- మూగల వెంకటస్వామి, ప్రమీల దంపతులు (జగిత్యాల)






# స్వరాష్ట్రంలో కొలువుల వెలుగులు

- తెలంగాణ ఏర్పాటు తర్వాత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియ
- ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి మరీ ప్రోత్సాహం
- దశాబ్దాల తర్వాత భర్తీకి నోచుకున్న ఖాళీలు
- ఉమ్మడి జిల్లాలో వేలాది మందికి జాబ్స్
- పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉద్యోగాలు
- కుటుంబాల్లో హర్షాతిరేకాలు
- సీఎం కేసీఆర్ కృషితోనే తమ పిల్లల కల నెరవేరిందంటున్న తల్లిదండ్రులు

..8లో

## రాష్ట్ర సర్కారు సహకారం.. యువత కల సాకారం

అవి రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. నిరుపేద కుటుంబాలు. 'తమ జీవితాలు ఇంతే.. పిల్లల భవిష్యత్ అయినా బాగుండాలి' అని కష్టపడి చదివించినా భవిష్యత్‌కు భరోసా లేని గడ్డు పరిస్థితులు. ప్రభుత్వాలు ఎన్నిమారుతున్నా ఏండ్ల తరబడి ఉద్యోగాల భర్తీ లేక ఆగమైపోయిన కుటుంబాల కొలువుల కల స్వరాష్ట్రంలో నెరవేరింది. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా బీఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చీ రాగానే జంబో నోటిఫికేషన్లు వేస్తూ ఉద్యోగాలు కట్టబెట్టింది. గ్రూప్స్, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీ ఇలా ప్రతి శాఖలో దశాబ్దాలుగా భర్తీకి నోచుకోని వేలాది పోస్టుల్లో నియామకాలు చేపట్టగా, యువత కల నెరవేరింది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసా దొరికింది. పైరవీలు, అవినీతికి తావులేకుండా కేసీఆర్ సర్కారు కృషితోనే తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయని, తమ దశ తిరిగిందని తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

- కరీంనగర్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)



మానకొండూర్ రూరల్: దేవంపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, పక్కన సుడా చైర్మన్ జీవీఆర్

# మీ ఆశీర్వాదమే నాకు అండ

..14లో

- ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలి • బీఆర్‌ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ విజ్ఞప్తి • మానకొండూర్ మండలంలో ఎన్నికల ప్రచారం
- బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు



చొప్పదండి: భూపాలపట్నంలో అభివాదం చేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

# మీ ఓటు రైతుబంధుకా.. రాబందులకా..?

- ప్రజలారా మీరే ఆలోచించండి • కాంగ్రెస్ వస్తే సంక్షోభమే
- కరెంట్ కష్టాలతో కర్ణాటక కటకట • కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలు నమ్మవద్దు • కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష • అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆదరించండి
- స్థానిక బిడ్డగా ఆశీర్వదించండి • బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- చొప్పదండి మండలంలో ఎన్నికల ప్రచారం

..16లో



బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

# నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

- జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- నూతన కలెక్టర్ పమేలా సత్పతి
- ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం

..16లో



మాట్లాడుతున్న సీపీ అభిషేక్ మహంతి

# ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలు చేయాలి

- నూతన పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి
- కమిషనరేట్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- పోలీస్ అధికారులతో సమీక్ష

..16లో